కర్నూలు । నంద్యాల వార్త
20 జూన్, 2023 మంగళవారం పేజీలు 4

# అర్జీదారులు సంతృప్తి చెందేస్థాయిలో సమస్యలు పరిష్కరించాలి

**- స్పందనలో జిల్లా కలెక్టరు**




**నంద్యాల, జూన్ 19, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 23న జగనన్న సురక్ష యాప్‌ను ప్రారంభించనున్నారని ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పకడ్బంది ప్రణాళిక రూపొందించుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టరుతో పాటు జేసి టి నిశాంతి, డిఆర్వో పుల్లయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ యాప్‌ను ప్రారంభించిన అనంతరం ఈనెల 24 నుంచి వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి అమలుచేస్తున్న పథకాలను సంబంధించి ప్రజలతో చర్చించి సమస్యలను గుర్తించి వాటిని నమోదుచేసుకొని సదరు వివరాలను సంబంధిత డిజిటల్ అసిస్టెంటుకు ఇవ్వాలని అదేశించారు. ఇందుకు సంబంధించి నంద్యాల నియోజకవర్గానికి డిఆర్‌డిఏ పిడిని, డోన్‌కు ఆర్‌డబ్ల్యుఎస్‌ఈని, నందికొట్కూరుకు భూగర్భజల శాఖ డిడిని, బనగానపల్లెకుపరిశ్రమల శాఖ జిల్లా మేనేజరు, ఆళ్ళగడ్డకు నంద్యాల ఆర్డీఓ, ఆత్మకూరుకు పట్టుపరిశ్రమశాఖ డిడి, పాణ్యంకు మార్క్‌ఫెడ్ జనరల్ మేనేజర్లను నోడల్ అధికారులుగా వ్యవహారిస్తారని పేర్కొన్నారు. స్పందన కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను నాణ్యతో పరిష్కరించాలన్నారు. పరిష్కార వేదికలో కొన్ని వినతులు నందికొట్కూరు మండలం కొణిదేల నివాసి మల్లేశ్వరి, లక్ష్మీదేవిలు తమ భూములను తమ పేర్లమీద రెవిన్యూ రికార్డులో నమోదు చేయాలని కోరారు. కోవెలకుంట్ల మండల నివాసి విజయ్‌కుమార్ నా భర్త దొరస్వామి 2022లో చనిపోయారని తన భర్తకు శిరివెళ్ళ మండలం కామినేనిపల్లె, గోవిందపల్లె గ్రామాల్లో పొలం, ఇల్లు ఉన్నాయని నాకు రావాల్సిన అస్తిని నా భర్త కుటుంబ సభ్యులు ఇవ్వకుండా వేదిస్తున్నారని చర్యలు తీసుకోవాలని కోరారు. బండిఆత్మకూరు నివాసి మహమ్మద్ ఆలీ తన స్థలంలో రేకుల గదిని తొలగించారని నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో 244 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరుకు వినతులు సమర్పించారు.

## చేతబడి చేశారంటూ..
# నగ్న పూజలు..!

- దాదాపు రూ.9లక్షల వసూళ్లు
- బాధితురాలి ఫిర్యాదుతో కటకటాల వెనక్కి



**చాగలమర్రి, జూన్19, ప్రభాతవార్త:** చాగలమర్రి మండలంలోని ఓ బాధిత మహిళ భర్తకు ఆరోగ్యం సరిగ్గాలేక పోవడంతో బాధపడుతున్న మహిళను ఆసరాగా చేసుకుని చేతబడి చేశారంటూ మాయమాటలు చెప్పి విరుగుడు పూజలు, నగ్న పూజల పేరుతో దాదాపు రూ.9లక్షలు వసూళ్లకు పాల్పడిన రుద్రవరం మండలం ముత్తలూరు గ్రామానికి చెందిన నిందితురాలు బత్తలూరు లక్ష్మినాగమ్మ అలియాస్ బోయ సాయమ్మ, నంద్యాల మండలం చాబోలుకు చెందిన నిందితుడు మహమ్మద్ హుస్సేన్‌లను అదుపులోకి తీసుకుని అరెస్ట్‌చేసినట్లు ఎస్ఐ రమణయ్య సోమవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు చాగలమర్రి మండలానికి చెందిన ఓ మహిళ మూడేళ్ల క్రితం తన భర్తకు ఆరోగ్యం సరిగాలేదని బాధపడుతున్న విషయం గుర్తించిన రుద్రవరం మండలం ముత్తలూరు గ్రామానికి చెందిన బోయ సాయమ్మ బాధిత మహిళను కలిసి చేతబడి చేశారని మాయమాటలు చెప్పి దానికి విరుగుడు పూజలు చేయాలని పూజల కోసమని రూ.3లక్షలు వసూళ్ళు చేసిందని అయినా ఆరోగ్యం మెరుగుకాక పోవడంతో చేతబడి బలంగా చేశారని తనకంటే పెద్దస్వామి దగ్గర పూజలు చేయాలని నంద్యాల మండలం చాబోలుకు చెందిన పోలూరు మహమ్మద్ హుస్సేన్‌ను పిలిచి బాధిత మహిళకు పరిచయం చేసింది. అతడు కూడా ఆ మహిళకు మాయమాటలు చెప్పి ఆమె వద్ద రూ.6లక్షలు వసూళ్లు చేశాడని పూజల్లో భాగంగా బాధితురాలికి వారి కుటుంబంలోని మరో ముగ్గురికి ఒకరికి తెలియకుండా మరొకరికి పూజల పేరుతో భయపెట్టి నగ్న పూజలు చేయించారన్నారు. బాధిత మహిళ నిలదీయడంతో ఆమెను బలవంతం చేసేందుకు ప్రయత్నించగా తప్పించుకుని చాగలమర్రి స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసిందన్నారు. ఈ విషయం పై కేసు నమోదుచేసి కేసు విచారణలో భాగంగా సోమవారం ఉదయం రుద్రవరం మండలం ముత్తలూరు గ్రామంలో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. మూఢనమ్మకాల పేరుతో ఎవరైనా అబద్దపు పూజలు,నగ్న పూజలు,చేతబడి,బానామతి,లంకెబిందెలు వెలికితీస్తామని మాయమాటలు చెప్పేవారిని నమ్మవద్దని అటువంటి వారు ఎవరైనా ఉంటే తమకు సమాచారం అందించాలన్నారు.

# గ్రీవెన్స్‌లను ఎప్పటికప్పుడే పరిష్కరించాలి

**జగనన్నకు చెబుదాం, స్పందనపై సీరియస్‌గా పని చేయండి : కలెక్టర్ డా.జి.సృజన**



**కర్నూలు, జూన్ 19, ప్రభాతవార్త :** జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ లను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, జాయింట్ కలెక్టర్ ఎస్.మౌర్య స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు మరియు మండలాల నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్‌లను నాణ్యతగా పరిష్కరించడం అత్యంత కీలకమన్నారు. గ్రీవెన్స్ పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సకాలంలో పరిష్కరించడం ముఖ్యమన్నారు. ప్రత్యేక దృష్టి సారించి గ్రీవెన్స్ ను పెండింగ్ ఉంచకుండా పరిష్కరించాలని ఆదేశించారు. నాణ్యతగా గ్రీవెన్స్ కు పరిష్కారం చూపించి రీఓపెన్ రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు గ్రీవెన్స్ పరిష్కారం పై ప్రతిరోజు మానిటర్ చేయాలన్నారు. జులై 1 నుండి ఆగస్టు 1 వరకు జిల్లాలో నిర్వహించే జగనన్న సురక్ష పథకం లో భాగంగా జూన్ నెల 24 నుండి 30 వరకు ఇంటింటికీ వెళ్లి సర్వే చేయుట మరియు సచివాలయ పరిధిలోన నిర్వహించే క్యాంపులన ప్రత్యేక ప్రణాళికలు చేపట్టాలని ఆర్డీఓలు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, యం.పి డి ఓ లన ను ఆదేశించారు. ఈ నెల24 నుండి 30 వరకు వార్డు,గ్రామ సచివాలయ పరిధిలోని ఇంటింటికీ వాలంటీర్లు సచివాలయ సిబ్బందిన వెళ్లి వారికి ప్రభుత్వం నుండి ఎలాంటి సర్టిఫికెట్లు అవసరం ఉందో తెలుసుకోవాలని సూచిం చారు..

**జాతీయ కుష్ఠ నిర్మూలన పోస్టర్ల ఆవిష్కరణ....**

జాతీయ కుష్ఠ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 26 వ తేదీ నుండి జూలై 16 వ తేదీ వరకు 21 రోజులు ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు..సచివాలయ వ్యవస్థ ద్వారా లెప్రసీ అనుమానిత వ్యాధిగ్రస్తులను సమర్ధవంతంగా గుర్తించడానికి గాను ఇంటింటికి వెళ్లి వాలంటీర్లు సర్వే నిర్వహించి ఇంకా ఇంత వరకు గుర్తించని/నమోదు కానీ కేసులను గుర్తించి సదరు వ్యాధి ఇతరులకు సోకకుండా సర్వే చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకుగాను జిల్లా పరిషత్ సిఈఓ, మున్సిపల్ కమీషనర్లు సచివాలయ, వాలంటీర్లకు ఆదేశాలు ఇవ్వడంతో పాటు ఆశా, వాలంటీర్లు జూన్ 26వ తేది నుంచి ఇంటింటి సర్వే నిర్వహించి అనుమానితులను గుర్తించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు కూడా వారికి కేటాయించిన గ్రామాలకు వెళ్ళినప్పుడు హౌసింగ్ సంబంధించి ఏ విధంగా అయితే సమీక్షలు నిర్వహించుకొని పనులలో పురోగతి సాధిస్తున్నారో అదే విధంగా లెప్రసీ వ్యాధిగ్రస్తులను గుర్తించడం, . కాలానుగుణంగా వచ్చే డెంగ్యూ, మలేరియా వ్యాధులపై మండల స్థాయి అధికారులు దృష్టి సారించాలన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వే రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఇప్పటి వరకు 23 కేంద్రాలలోనే రిజిస్ట్రేషన్లు ప్రారంభం అయ్యాయని, మిగితా 34 కేంద్రాల్లో కూడా రిజిస్ట్రేషన్లు ప్రారంభించాలన్నారు. రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న జిల్లా రిజిష్టర్ ను సంప్రదించి సమస్యను నివృత్తి చేసుకొని రిజిస్ట్రేషన్లు ప్రారంభించాలన్నారు. సమావేశంలో డిఆర్ఓ నాగేశ్వర రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రమ, నాగ ప్రసన్న లక్ష్మి, జిల్లా పరిషత్ సిఈఓ నాసర రెడ్డి, సిపిఓ అప్పలకొండ, డిఎం అండ్ హెచ్ఓ రామ గిడ్డయ్య, జిల్లా కుష్ఠ,ఎయిడ్స్ మరియు టిబి నివారణ అధికారి డాక్టర్ ఎల్.భాస్కర్, ఆఔఓవీ డాక్టర్ మల్లికార్జున రెడ్డి, హెచ్ఈఓ శివశంకర్, డిప్యూటీ హెచ్ఈఓ దేవ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కనుమా కలెక్టరమ్మా..!

: నిండు సభలో నిద్రావస్థ..!
: నిద్దురపోయిన అధికారి నివ్వెరపోయిన ఫిర్యాదుదారులు

**సమస్యల పరిష్కార వేదికలో ఓ అధికారి నిద్దురలోకి జారుకున్నాడు. ఒక వైపు ఫిర్యాదుదారులు తమ మొర ఆలకించాలని వేడుకుంటున్న సమయంలో గుర్రుపెట్టి నిద్రపోయాడు. సమస్యలపై సాక్షాత్తు కలెక్టర్ స్పందిస్తున్న సమయంలో సదరు అధికారి కునుకుపాటు తీశాడు. గాఢ నిద్రలో ఉన్న సదరు అధికారిని చూసిన తోటి అధికారులు, ఫిర్యాదుదారులు ఒక్కసారిగా నెవ్వెరపోయారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్పందనలో పడకేసిన అధికారిపై సర్వత్రా చర్చనీయాంశమైంది.**

2లో



## చికిత్స పొందుతూ కోలుకోలేక.. కౌలు రైతు మృతి

2లో



**బనగానపల్లె, జూన్19, ప్రభాతవార్త:** నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పండ్లాపురం గ్రామానికి చెందిన బుర్రా జనార్ధన్(36) అనే కౌలు రైతు చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు పండ్లాపురం గ్రామానికి జనార్ధన్ తనకు సొంత వ్యవసాయ పొలంలేదని కొంత మంది దగ్గర పొలం కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసేవాడన్నారు.

# ఆర్యవైశ్యులందరిని బలోపేతం చేయడంతో పాటు వారి గౌరవాన్ని పెంచుతాం..

**కర్నూలు విద్య, జూన్ 19, ప్రభాతవార్త:** ఆర్యవైశ్యులందరిని బలోపేతం చేయడంతో పాటు వారి గౌరవాన్ని పెపొందించేలా ప్రపంచ ఆర్యవైశ్య కార్యక్రమాలు ఉంటాయని ఆర్యవైశ్య మహాసభ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ చైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, యువ పారిశ్రామిక వేత్త టీజీ భరత్‌లు పేర్కొన్నారు. కార్య క్రమంలో ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ అధ్యక్షులు టంగుటూరు రామకృష్ణ, ఉపాధ్యక్షులు రాజశేఖర్, జిల్లా అధ్యక్షులు గోపాల్, కో-ఆర్డినేటర్ ఇల్లూరు లక్ష్మయ్య, వాసవి సముదాయం అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు మహిళా విభాగం ప్రతినిధులు జ్ఞానేశ్వరమ్మ, రాజ్యలక్ష్మీ, పద్మజ, ఉమాదేవితోపాటు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర ్భంగా పదవ తరగతి, ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన ఆర్యవైశ్య విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఈసందర ్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యులను ఐక్యమత్యంగా ఉంచేందుకు వీలుగా ప్రపంచ ఆర్యవైశ్య మహాసభను ఏర్పాటు చేశామని వివరించారు. స్థాపించిన అనతికాలంలోనే ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ఆర్యవైశ్య సామాజిక వర్గానికి సంబంధించిన ఎన్నో సంస్థలున్నాయని కానీ ప్రపంచ ఆర్యవైశ్యమహాసభ మరింత శక్తివంతంగా ఎదుగుతుందని చెప్పారు. అనంతరం ఆర్యవైశ్యమహాసభ ఆంధ్రప్రదేశ్ నార్త్ విభాగం అధ్యక్షులుగా కోన శ్రీనివాసరావు,జనరల్ సెక్రెటరీగా నరసింహారావుతో కూడిన నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేశారు. వీరందరిని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, యువ పారిశ్రామిక వేత్త టీజీ భరత్ తదితరులు అభినందించారు.



## సీఎం మల్లికార్జున రిజర్వాయర్‌పై సరైన నిర్ణయం తీసుకుంటాం

**- ఎమ్మెల్యే తోగరు ఆర్థర్**



**మిడుతూరు, జూన్19, ప్రభాతవార్త ;** మల్లికార్జున రిజర్వాయర్ నిర్మాణం గురించి పున:పరిశీలించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సరైన నిర్ణయం తీసుకుంటారనే విషయం సీఎం క్యాంపు కార్యాలయం నుంచి లికిత పూర్వకంగా సమాచారం అందిందని, దీనిపై ప్రజల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నియోజకవర్గ ఎమ్మెల్యే తోగరు ఆర్థర్ అన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే మాట్లాడుతూ చింతలపల్లి, దేవనూరు, సున్నంపల్లి, గుడిపాడు గ్రామాల ప్రజలు గడపగడపలో కార్యక్రమంలో నన్ను కలిసి రిజర్వాయర్ నిర్మాణం వద్దు అంటూ వినతి పత్రం ఇచ్చారన్నారు. అయితే ఇటీవల పత్తికొండ నియోజకవర్గం పర్యటనకు వచ్చిన సీఎంను తాను కలిసి రిజర్వాయర్‌పై వివిధ గ్రామాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, రైతులు కోల్పోయే విలువైన భూములు, నష్టాన్ని గురించి స్వయంగా వివరించి రైతుల పక్షాన నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. అంతేగాకుండా సీఎంకు రైతుల తరపున ఒక లెటర్ పంపడం జరిగిందన్నారు. దీంతో సీఎం కార్యాలయం నుంచి రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, పున:పరిశీలించి, సరైన నిర్ణయం తీసుకుంటామని లికిత పూర్వకమైన సమాచారం వచ్చిందని ఎమ్మెల్యే చెప్పారు.

## భవిష్యత్తుకు గ్యారంటీ నినాదంతో శ్రీకారం చుట్టిన టిడిపి



2లో

**నంద్యాల, జూన్ 19, ప్రభాతవార్త:** భవిష్యత్తుకు గ్యారంటీ అనే నినాదంతో బస్సు యాత్రకు శ్రీకారం చుట్టిన తెలుగుదేశం పార్టీ. సోమవారం తెలుగుదేశం మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర కమిటీ దిశానిర్దేశం చేసిన జాతీయ అధినేత నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జీ భూమా బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన దిశానిర్దేశం చేశారు.

## నాకోడలు నానా ఇబ్బందులు పెడుతుంది

**- పోలీస్‌స్పందనకు 115 ఫిర్యాదులు -చట్టపరిధిలోని కేసులకు న్యాయం చేస్తాం**




**నంద్యాల క్రైం, జూన్ 19, ప్రభాతవార్త:** దుర దృష్టశాత్తు నా కుమారుడు కిశోర్ చనిపోగా అతని భార్య నా కోడలు అయిన రమా నన్ను నానా ఇబ్బదులు పెడుతూ ఇంటిని గెంటివేయాలని చుస్తుందని తన పుట్టింటివారిని తరచు పిలుచుకువచ్చి గొడవచేస్తు నాపైదాడిచేయడానికి ప్రయత్నిస్తుందని నాకు న్యాయంచేయండని కె పెద్ద చిన్నమ్మ ఎస్పీకి ఫిర్యాదు చేసింది. ప్రతిసోమవారం జిల్లా కేంద్రమైన ఎస్పీ కార్యాలయంలో పోలీస్ స్పందన జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆయన పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి వెంకటరాముడు, ఎస్‌బి డిఎస్పీ జెవి సంతోష్, సిఐ దస్తగిరిలతో కలిసి స్పందన కార్య క్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు వివిధ సమస్యల పరిష్కారం పట్ల 115 ఫిర్యాదులు ఎస్పీ స్వీకరించారు. నా భర్త ప్రైవేట్ స్కూల్‌లో పనిచేస్తున్నారు. స్కూల్‌కు దగ్గరగా ఉండడం కొరకు ఎన్‌జిఓ కాలనీలో మేం అద్దెకు నివసిస్తున్నాం, నా సొంత గృహం నంద్యాల పట్టణంలోని మూలసాగరంలో ఉంది. దానిని రామినేని రాజునాయుడు ఆర్‌వీఎఫ్ ప్రసిడెంట్‌కు ప్రస్తుతం బాడుగకు ఇచ్చాం. నా ఆర్థిక పరిస్థితులు బాగలేక నా సొంతింటికి వెళ్లాలని నిర్ణయించుకొని రాజు నాయుడును ఇల్లు ఖాళీ చేయమని అభ్యర్థించగా ఖాళీచేయకుండా ఇంటి అద్దె ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని పత్తి సువర్ణ ఫిర్యాదు చేశారు. స్పందనలో ఎక్కువగా సివిల్ తగాదాలు అత్తారింటి వేదింపులు, అన్నతమ్ముల తగాదాల ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. స్పందనకు వచ్చే ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని మరోసారి పునరావృతం కాకుండా చూడాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై అధికారులు తీసుకున్నచర్యలపై ఎప్పటికప్పుడు జిల్లా ఎస్పీకార్యాలయానికి అందించాలన్నారు. ప్రతిసోమవారం జిల్లా ఎసీ ్పకార్యాలయ కేంద్రం పరిధిలోని సబ్‌డివిజన్ పోలీస్ అధికారి కార్యాలయంలో స్పందనను నిర్వహించాలని జిల్లా ఎస్పీ అదేశించారు. ఈకార్యక్రమంలో దిశ ఎస్ఐ దానమ్మ, ఎఆర్ సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు. స్పందకు వచ్చిన బాధితులకు ఓంకారం దేవస్థానం భోజనాలు ఏర్పాటు చేశారు.

# శాశ్వత పరిష్కారం కావాలంటే.. కొన్ని రోజులు ఇబ్బందులు తప్పవు..!

- అభివృద్దిని అడిగేది మీరే.. అభివృద్ధి పనులు జరుగుతుంటే అడ్డుకునేది మీరే..
- ఇలా అయితే మన ఊరు ఎప్పుడు అభివృద్ధి చెందుతుంది
- ఎమ్మెల్యే తనయుడు జయమనోజ్‌రెడ్డి



**శాశ్వత పరిష్కారం కావాలంటే.. కొన్ని రోజులు ఇబ్బందులు తప్పవని.. అభివృద్ధి జరుగుతున్నప్పుడు స్థానిక ప్రజలు స్వచ్చంధంగా సహకరించాలని ఎమ్మెల్యే తనయుడు జయమనోజ్‌రెడ్డి తెలిపారు. కానీ అభివృద్ధి జరిగిన చోట నివాసముంటున్న ప్రజలు బయటకు చెప్పడం లేదని మాకు ప్రతిపక్షాలకు ఉన్నన్ని మీడియాలు లేవన్నారు. గతంలో 25పైసలు పనిచేస్తే రూపాయంత గొప్పలు చెప్పుకుని చూపించేవారని నేడు మా ప్రభుత్వంలో రూపాయి పనిచేసినా మాకు 25శాతం పబ్లిసిటీ చేసుకోలేకపోతున్నామన్నారు. మాది పబ్లిసిటీ ప్రభుత్వం కాదని సింపిల్‌గా ప్రజా ప్రభుత్వం అన్నారు.**

**ఆదోని, జూన్ 19, ప్రభాతవార్త** సోమవారం ఆదోనిలో ఎమ్మెల్యే సాయి ప్రసాద్‌రెడ్డి ఆదేశానుసారం పలువార్డులలో సిసి రోడ్లు,డ్రైనేజీలు పలు అభివృద్ది కార్యక్రమాలకు పూజా కార్యక్రమాలకు హాజరైన మనోజ్‌రెడ్డి పూజ అనంతరం క్రాంతినగర్‌లో పాత్రికేయులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ప్రత్యేక చొరవతో 2019 నుండి 2023వరకు అర్బన్ పరిధిలో సుమారు రూ.20కోట్లపైన పలు అభివృద్ది పనులు చేయడం జరిగిందన్నారు. ప్రధాన రోడ్లలో పని జరిగితేనే ఆదోని అభివృద్ది చెందినట్లు అనుకోవడం పొరపాటు అని స్థానికంగా ఇరుకుగా ఉన్న గల్లీల్లో,వీధుల్లో మా ప్రభుత్వంలో ఇప్పటివరకు ఎన్నో రోడ్లు,డ్రైనేజీలు, నీటి కొళాయిలు వేశామన్నారు. కానీ అభివృద్ది జరిగిన చోట నివాసముంటున్న ప్రజలు బయటకు చెప్పడం లేదని మాకు ప్రతిపక్షాలకు ఉన్నన్ని మీడియాలు లేవన్నారు. గతంలో 25పైసలు పనిచేస్తే రూపా యంత గొప్పలు చెప్పుకుని చూపించేవారని నేడు మా ప్రభుత్వంలో రూపాయి పనిచేసినా మాకు 25శాతం పబ్లిసిటీ చేసుకోలేకపోతున్నామన్నారు. మాది పబ్లిసిటీ ప్రభుత్వం కాదని సింపిల్‌గా ప్రజా ప్రభుత్వం అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా పట్టణంలో వార్డు సమస్యలు తెలుసుకున్నామన్నారు. చాలా ఏళ్లుగా కొన్ని వీధుల్లో సమస్యలు పరిష్కరించడం లేదని ప్రజలు కోరడంతో మా దృష్టికి వచ్చిందన్నారు. మా ప్రభుత్వంలో ఇన్ని అభివృద్ది పనులకు శ్రీకారం చుడుతున్నామని నెలల వ్యధిలోనే పనులు కూడా పూర్తి చేస్తున్నామన్నారు. సోమవారం సుమారు నాలుగు వార్డులలో రూ.60లక్షలపైన పనులకు శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. రానున్నది కూడా మన ప్రభుత్వమేనని మరోమారు జగన్‌మోహన్‌రెడ్డిని, సాయిప్రసాద్‌రెడ్డిని గెలిపించుకుని ఆదోనికి మరింత అభివృద్ధి పథంలో నడిపించుకుందామని తెలిపారు. ఇదిలా ఉండగా భూమి పూజ జరిగి 5ని॥లు కూడా అవ్వకముందే స్థానిక ప్రజలు ఇరువైపులా అధికారులతో వాదులాడుకుంటుండగా ఏమైందని మనోజ్‌రెడ్డి అడుగగా ఈ రోడ్డు,డ్రైనేజీలు వేస్తే మా ఇంటి మెట్లు పోతాయని ముందు వేసుకున్న షెడ్లు తీయాలి అంటూ వాదు లాడడం చూసి ప్రజలు మీరే అధికారులు, మాకు సహకరించకపోతే ఎలా..? అభివృద్ది జరగలేదని అనేది మీరే..అభివృద్ధి చేయడానికి వస్తే అడ్డుకునేది మీరే ఇలా ఉంటే మన ఊరు ఎలా బాగుపడుతుంది మీ వార్డు సమస్యలు ఎలా తీరుతాయంటూ వార్డు ప్రజలపై అక్కసు వెల్లగక్కారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ శాంత,మున్సిపల్ కమీషనర్ రఘునాథ్‌రెడ్డి,మున్సిపల్ ఇంజనీర్ నాగ భూషణంరెడ్డి,వార్డు కౌన్సిలర్లు రఘునాథ్‌రెడ్డి, వైసిపి నాయకులు సిద్ద మల్లికార్జున,జికె రాజు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల భవిష్యత్తు కోసమే విద్యకు పెద్దపీట

**- చరిత్రలో విద్యకు రూ.60 వేల కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఉందా?**



**కర్నూలు మున్సిపల్, జూన్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేదల భవిష్యత్తు బాగుండాలనే ఉద్దేశంతోనే వారి పిల్లల చదువులకు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని నగర మేయర్ బి వై రామయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న 19 వార్డు నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీలో అంబేద్కర్‌నగర్ నందు ఉన్న నగర పాలక ప్రాథమిక పాఠశాలలో జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి మేయర్ హాజరై విద్యాకానుక కిట్లతో పాటు ఆయన పుట్టిన రోజు సందర ్భంగా వచ్చిన పుస్తకాలు, పెన్నులు, ఫెన్సిళ్ల తదితర స్టేషనరీని విద్యార్థులకు అందజేశారు. ఈసందర ్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం లేక ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు కట్టలేక ఇబ్బందులు ఎదుర్కొన్న పేదలకు ఆరు పథకాల ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు నాంది పలికారన్నారు. చదువుకు దూరమైన పిల్లలను కూడ ప్రోత్సహించి వారికి చదువు దగ్గరయ్యేలా చేశారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టరు ఎన్ గోపాల్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు నిర్మల, నాయకులు కనికే శివరాం, సామన్న, వెంకటస్వామి, వెంకటరమణ, లక్ష్మీపతి, తిరుపాలు, శ్రీను, చిన్న, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల దాహార్తికి.. అమృత్ స్కీం కింద.. రూ.21.16 కోట్లు



**నంద్యాల, జూన్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల తాగునీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ప్రభుత్వంతో చర్చించి రూ.21.16 కోట్లు మంజూరు

# కనుమా కలెక్టరమ్మా ..!

**కర్నూలు, జూన్ 19, ప్రభాతవార్త :** వెనుకబడిన జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలన్న తాపత్రయంలో జిల్లా కలెక్ ్టర్ మండుటెండలు సైతం లెక్క చేయకుండా జిల్లాలో కలియతిరుగుతున్నారు. అదే విధంగా ప్రతి రోజు అధికారులతో సమీక్షలు నిర్వహించి పనులు వేగంగా చేయాలని ఆదేశిస్తూ... తగిన సూచనలిస్తున్నారు. జిల్లా అభివృద్ధి పట్ల కలెక్టర్‌కు ఉన్న ఆసక్తి కొందరు అధికారులలో లేదని చెప్పడంలో అతిశయోక్తి లేది. అందుకు ఆయా శాఖల పనితీరు కొలమానంగా నిలుస్తోంది. ఇక రాష్ట్ర , జిల్లా యంత్రాంగాలు ప్రతిష్టగా తీసుకుని నిర్వహిస్తున్న "స్పందన" కార్యాక్రమం కొందరు అధికారుల నిర్లక్ష్య పోకడల వలన అబాసుపాలవుతోంది. తాజాగా స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.సృజన, జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య ఇతర జిల్లా అధికారులు ఉన్న సమయంలో వక్ ్ఫబోర్డుకు చెందిన ఉద్యోగి ప్రశాంతంగా నిద్రపోతూ కన్పించారు. కూర్చుని ఆయన కునుకుతీయడం మీడియా గుర్తించింది. ఈ విషయంపై పక్కన ఉన్న అధికారులతో మాట కలుపగా అంత కన్నా ఏం చేయాలి అన్న చందంగా మాట్లాడారు. సదరు ఉద్యోగి మీ విభాగమేనా అని మైనారిటీ సంక్షేమశాఖ అధికారిణిని అడుగగా కాదు వక్ఫ్ బోర్డు అధికారి అని చెప్పారు. ఆయన నిద్దురపోతున్నారని చెప్పగా ఏం చేద్దామండి బీపీలు, షుగర్‌లు ఉన్న వాళ్ల అలాగే ఉంటారన్నారు. ఇక్కడ నిద్రపోవడం సమస్య కాదు... కలెక్టర్ అధ్యక్షతన జరుగుతున్న "స్పందన" కార్యక్రమం పట్ల అక్కడ హాజరయ్యే అధికారుల ఆలోచనా విధానం ఎలా ఉంది అన్నదే ముఖ్యం. ప్రశాంతంగా తమ కారా ్యలయంలో ఫ్యాన్ కింద లేదా ఏసీలో కూర్చుని ఒకటి రెండు ఫైళ్లు తిరగేసి బోజనానికి వెళ్లే తమకు ఏమిటి శిక్ష అన్న భావన చాలా మందిలో కన్పింస్తోంది తప్ప జిల్లా అభివృద్ధిలో ఉన్నతాధికారులకు సహకరించి తమ ఉద్యోగ బాధ్యతను నిర్వర్తించడంతో పాటు జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామన్న భావన చాలా మందిలో లేదు. ఇలాంటి అధికారుల కారణంగా కలెక్టర్ శ్రమ బూడిదలో పోసిన పన్నీరు అవుతోంది. ఈ పరిస్థితిని కలెక్టర్ చక్కబెట్టుకుంటారా లేక ఎంత కష్టపడ్డా ఇక్కడ ఫలితాలు రావన్న నిరాశతో నామ మాత్రపు పనితీరుతో ముందుకు సాగుతారో వేచి చూడాల్సిందే...

## చికిత్స పొందుతూ కోలుకోలేక.. కౌలు రైతు మృతి

**(మొదటి పేజీ తరువాయి )** కౌలుకు తీసుకున్న పొలంలో మొక్కజొన్న పంట వేసుకుని ఆ పొలంలో పెట్టుబడికి గ్రామంలో కొంత మంది దగ్గర అప్పులు చేశాడని అయితే దిగుబడి సరిగారాకపోవడంతో ఈనెల 16వ తేదిన సాయంత్రం 4 గంటలకు ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగాడాన్నారు.గమనించిన భార్య బుర్రా ఇందిరా,మృతుడి తల్లిద ండ్రులు చికిత్స నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఈనెల 18వతేది ఆదివారం మృతి చెందాడన్నారు.మృతుడి భార్య ఇందిరా ఫిర్యాదు మేం ్కు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలియజేశారు.

## భవిష్యత్తుకు గ్యారంటీ నినాదంతో శ్రీకారం చుట్టిన టిడిపి

**(మొదటి పేజీ తరువాయి )** చంద్రబాబు మాట్లాడుతూ చైతన్యరథంపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృతస్థాయి ప్రచారం నిర్వహించనున్నట్లు అందుకు రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చైతన్యరథం బస్సులను వాహనాలను జెండా ఊపీ చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. మంగళగిరిలోని టిడిపి కార్యాలయంలో విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న నాయకులకు రాబోయే ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకమైనవని కలిసికట్టుగా ఐక్యమత్యంతో టిడిపి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవశ్యకతను వివరించారు. భూమా బ్రహ్మానందరెడ్డితో పాటు టిడిపి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జీ గౌరు వెంకటరెడ్డి, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్థన్‌రెడ్డి, డోన్ ఇంచార్జీ ధర్మవరం సుబ్బారెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## నంద్యాల దాహార్తికి.. అమృత్ స్కీం కింద.. రూ.21.16 కోట్లు

**(మొదటి పేజీ తరువాయి )** చేయించారు. నంద్యాలలో ప్రస్తుతం ఏ వీధిలో చూసిన తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది దీనిని అధిగమించడానికి అమృత్ స్కీం కింద గతంలో నిధులు మంజూరు చేశారు. నిధులు సరిపోకపోవడంతో ఎమ్మెల్యే శిల్పా మరో అడుగు ముందుకేశారు. డిజైన్ మార్పు మరియు సాంకేతిక కారణాల వల్ల ఖర్చు పెరగడంతో అదనంగా రూ.21.16 కోట్లు కావాల్సివస్తోందని నివేదిక గతవారం విజయవాడలో ఆయన సమర్పించారు. దీంతో ప్రభుత్వం రూ.21.16 కోట్లు మంజూరు చేస్తు జీఓను విడుదల చేసినట్లు సమాచారం. దీంతో రానున్న రోజుల్లో నంద్యాల అన్నివార్డుల్లో పూర్తిగా తాగునీటి సమస్య తొలిగిపోతుందని వారు అంటున్నారు.

## బాలుడి సజీవ దహనంపై పాఠశాలలో పోస్టర్లు ఆవిష్కరణ

**మద్దికెర,జూన్ 19,ప్రభాతవార్త :** బాలుడి సజీవ దహనంపై మండల టిడిపి నాయకులు పాఠశాలలో పోస్టర్లు ఆవిష్కరించి అతికించడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం టిడిపి తాలుక తెలుగు యువత అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో పదవ తరగతి బాలుడు అమర్‌నాథ్‌గౌడ్ సజీవ దహనాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. చదువకునే బాలుడుపై ఈ దురాక్రమణ ఏమిటని ప్రశ్నించారు. గంజాయి మత్తులో వైసిపి సైకోలు విచ్చలవిడిగా పెరిగిపోయారన్నారు. పసివాడిని చదిమేశారన్నారు. నింధితులను వెంటనే అరెస్టు చేసి అమర్‌నాథ్ కుటుంబానికి రూ.50లక్షల పరిహారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ న్యాసరి లక్ష్మీనారాయణ,టిడిపి టౌన్ అధ్యక్షుడు గడ్డం రామాంజనేయులు,రమేష్,వీరేంద్ర,భాష తదితరులున్నారు.

## బైకులు ఢీకొని ముగ్గురికి గాయాలు

**కొత్తపల్లి,జూన్19,ప్రభాతవార్త ;** బైకులు ఢీకొని ముగ్గురికి గాయలైన సంఘటన మండలంలోని పెద్దగుమ్మడాపురం గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆత్మకూరు మండలం కొత్తరామాపురం గ్రామానికి చెందిన యుగంధర్,వెంకటలక్ష్మమ్మ సంగమేశ్వరం వెళుతుండగా జూపాడుబంగ్లా మండలం తూడిచెర్ల గ్రామానికి చెందిన కిరణ్,జేమ్స్ అనే యువకులు ముసలిమడుగు గ్రామానికి బైకు పై వెళుతూ ఉన్న మార్గంలో పెద్దగుమ్మడాపురం గ్రామ సమీపంలో ముందుగా వెళుతున్న యుగంధర్ బైకు ను క్రాస్‌చేయబోయి అదుపుతప్పి ఢీ కొనడంతో కిరణ్ ముఖానికి,తలకు జేమ్స్‌తలకు తీవ్రగాయాలయ్యాయి అలాగే వెంకటలక్ష్మమ్మ కి కాలుకి గాయమయ్యింది. స్థానికులు 108 కు సమాచారం ఇవ్వగా వారు అక్కడికి చెరుకొని ఆత్మకూరు ప్రభుత్వ అస్పత్రికి తరలించారు. అనంతరం కిరణ్,జేమ్స్ లను మెరుగైన వైద్యంకోసం కర్నూలు సర్వజన ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష

**చాగలమర్రి,జూన్19,ప్రభాతవార్త:** ప్రజలకు ఏమైనా పత్రాలకు సంబంధించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం జగనన్న సురక్షలో భాగంగా ప్రజలకు ఏదైనా పత్రాలకు సంబంధించి,సర్టిఫికెట్లకు సంబంధించి లేదా సంక్షేమ పథకాలకు సంబంధించి,వేరు వేరు సమస్యలు ఏమైనా ఉన్నా వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు ఈనెల 23వ తేదిన జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపిడివో మహబూబ్ దౌలాలు తెలిపారు.సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ భవనంలో మండలంలోని పంచాయతీకార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఈనెల 23వ తేదిన జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభిస్తారన్నారు.24వ తేది నుంచి వలంటీర్లు,గృహసారథులు,సచివాలయాల కన్వీనర్లు,సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు,కుల,ఆదాయ,జనన,మరణ తదితర పత్రాల అవసరాలను గుర్తించి యాప్‌లో నమోదు చేయాలన్నారు.నెలరోజులపాటు సాగనున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలకు సంబంధించి మండల అధికారులు బృందాలుగా ఏర్పడి క్యాంప్‌లు నిర్వహించడం జరుగుతుందన్నారు అనంతరం ఫీల్డ్ ఆపరేషన్ ఏజెన్సీ ఎంఎల్‌వో హరికృష్ణ సిబ్బందికి ఈ కార్యక్రమం పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఈవోఆర్డీ సుదర్శన్‌రావు,పంచాయతీ కార్యదర్శులు,వీఆర్వోలు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో విద్యా పథకాలు ఆదర్శనీయం

**నందికొట్కూరు,జూన్ 19,ప్రభాతవార్త:** రాష్ట్రంలో అమలు అవుతున్న విద్యా పథకాలు దేశంలోనే ఆదర్శనీయమని కోట బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సలీంబాష అన్నారు. సోమవారం పట్టణంలోని కోట బాలుర పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు నగదు పురస్కారం కార్యక్రమం నిర్వహించారు. ప్రథమ మార్కులు సాధించిన మొల్ల షబానాకు రూ.3వేలు, రెండవ స్థానం ఆదిత్యకు రూ.2 వేలు,రజత పథకం,ప్రశంసా పత్రం,తృతీయ మార్కులు సాధించిన శివప్రసాద్ ఆచారికి కాంస్య పథకం,ప్రశంసా పథకం అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ మద్దిలేటి, ఉపాధ్యాయులు శారదమ్మ, సాలమ్మ, లలితమ్మ, సరోజినిదేవి,మల్లికార్జునరెడ్డి, వెంకటరమణ, రామిరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం పదిలం

**ఆదోని రూరల్,జూన్ 19,ప్రభాతవార్త**

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని సర్పంచ్ అల్లమ్మ గారి సరళమ్మ,వైసిపి నాయకులు పురుషోత్తంరెడ్డిలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో సర్పంచ్ అల్లమ్మ గారి సరళమ్మ ఆధ్వర్యంలో వైసిపి నాయకులు పురుషోత్తంరెడ్డి దగ్గరుండి పారిశుధ్య పనులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రత పాటించకపోతే డెంగ్యూ,మలేరియా తదితర వ్యాధులు వ్యాప్తి చెందుతాయని అందులో భాగంగానే గ్రామంలో పారిశుద్ధ్య కార్మికుల చేత కాలువల్లో పూడికతీతను తీయించినట్లు తెలిపారు.

## విలేకరిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

**ఆలూరు,జూన్ 19,ప్రభాతవార్త :** పత్తికొండ ఆంధ్రజ్యోతి విలేకరి,ఏపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్ గౌడ్‌పై దాడి చేసిన వైసిపి గూండాలను వెంటనే అరెస్టు చేయాలని ఏపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షుడు స్వరూప్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఆలూరు తహశీల్దార్ కార్యాలయంలో ఇంచార్ ్జ తహశీల్దార్ విజయ్‌కుమార్‌కు ఏపియుడబ్ల్యుజె నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా స్వరూప్‌కుమార్ మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాస్తూ వెలుగులోకి తీసుకొస్తున్న విలేకర్లపై రోజురోజుకు దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యుజె నాయకులు యశోద్‌కుమార్,రాజేష్,దానియేలు,మండల కార్యదర్శి రాజు,మల్లిస్వామి,మునిస్వామి,గోపాల్,గోవిందు,రాజు తదితరులున్నారు.

## 197 సోయాబీన్ ప్యాకెట్ల విత్తనాలు అమ్మకాలు నిలిపివేత

**వెలుగోడు,జూన్ 19,ప్రభాతవార్త:** పట్టణంలోని కోరమండల్ ఇంటర్నేషనల్ మన గ్రోమోర్ కేంద్రంలో సరి అయిన ఆధారాలు లేని 179 సోయాబిన్ ప్యాకెట్లను పట్టుకొని అమ్మకాలు నిలిపివేయాలని ఆదేశించారు. వాటి విలువ దాదాపు రూ.6.83లక్షలు ఉంటుందని వ్యవసాయశాఖ అధికారి పవన్‌కుమార్ తెలిపారు. సోమవారం మండల వ్యవసాయశాఖ అధికారి పవన్‌కుమార్ పట్టణంలో అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ నిభంధనలకు విరుద్దంగా విత్తనాలు అమ్మకాలు చేస్తే చర్యలు తప్పవన్నారు.వి.ఆర్.ఓ.లు, పోలీసులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన వై.మురళీమోహన్‌రెడ్డికి సన్మానం

**పగిడ్యాల, జూన్ 19,ప్రభాతవార్త :** నూతనంగా మండల విద్యాశాఖాధికారి -2,గా బాధ్యతలు చేపట్టినవై. మురళీమోహన్‌రెడ్డిని స్థానిక జెడ్పీపాఠశాల ప్రధానోపాధ్యాయులు మదుసూదనరావు సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్య క్రమంలో జెడ్పీటీసి పుల్యాల దివ్య, మండల విద్యాశాఖాధికారి సుభాన్, సర్పంచ్ పెరుమాలశేషన్న, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విలేకరిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**దేవనకొండ,జూన్ 19,ప్రభాతవార్త :** పత్తికొండ ఆంధ్రజ్యోతి విలేకరి రాజేష్‌గౌడ్‌పై దాడి చేసిన హోసూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులపై చర్యలు తీసుకోవాలని దేవనకొండ మండల పాత్రికేయులు చిన్న కాసీం,పెద్ద కాసీం,సోమన్న,వెంకటేష్,సిపిఐ మండల కార్యదర్శి నరసారావు,బాబు యాదవ్,నరస నాయుడు,వెంకటేష్‌ల ఆద్వర్యంలో సోమవారం తహశీల్దార్ వెంకటేష్ నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వార్త సేకరణలో భాగంగా పత్తికొండ మండలంలోని హోసూరు గ్రామానికి వెళ్లిన ఆంధ్రజ్యోతి విలేకరి రాజేష్‌గౌడ్‌పై వైసిపి నాయకులు దాడి చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రజాస్వామ్యంలో రోజురోజుకు విలేకర్లపై దాడులు పెరిగిపోతున్నాయని దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## గ్రామ అభివృద్దే తమ ధ్యేయం

**ఆలూరు రూరల్,జూన్ 19,ప్రభాతవార్త :** గ్రామ అభివృద్దే తమ ధ్యేయమని మూసానపల్లి గ్రామ సర్పంచ్ ఎంబి పార్వతి,వైసిపి నాయకులు సోములు అన్నారు. సోమవారం గ్రామంలోని వాటర్‌మెన్,సచివాలయ స్వీపర్‌లకు జీతం ఒక్కొక్కరికి రూ.4వేలను తమ సొంత డబ్బును పంచాయతీ సెక్రటరీ ద్వారా అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి జీతాలు రాకపోవడంతో వాటర్‌మెన్, సచివాలయ స్వీపర్‌ల కుటుంబ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వేతనం అందచేసినట్లు తెలిపారు. మంత్రి గుమ్మనూరు జయరాం సహకారంతో గ్రామ అభివృద్దికి కృషి చేస్తామన్నారు.

## మా ఊరికి రోడ్డు వేయండి మహాప్రభు..!

**హొళగుంద,జూన్ 19,ప్రభాతవార్త :** మా ఊరికి రోడ్డు వేయండి మహాప్రభు అని అధికారులకు స్పందనలో జేఏసి కమిటీ ఆద్వర ్యంలో సోమవారం వినతిపత్రాలు అందచేశారు. ఈ సందర్బంగా జేఏసి కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆర్థాంతరంగా ఆపేసిన హొళగుంద-ఆదోని రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. అలాగే బస్సులు వెంటనే పునరుద్దరించాలన్నారు. అధ్వాన్నంగా ఉన్న రోడ్డును త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులు,ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని పేర్కొన్నారు. రోడ్డు బాగోలేకపోవడంతో బస్సులు లేక ఇతర వాహనాలు లేక ఆదోనికి పోవడానికి ప్రజలు,విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇన్ని ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు,నాయకులకు ఏమాత్రం పట్టడం లేదన్నారు. మంజూరైన పనులు ప్రారంభించడంలో నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నిస్తూ జేఏసి ఆద్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ముందు మా ఊరికి రోడ్డు వేయాలనే నినాదాల చేశారు. మండల అధికారులు స్పందించాలని ప్రజలు సమర్పించిన లేఖలను ఉన్నతాధికారులకు పంపించాలని జేఏసి నాయకులు డిమాండ్ చేశారు. అధికారులు, నాయకులు నిర్లక్ష్యం వీడి రోడ్డు పనులు చేపట్టాలన్నారు. ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న కాంట్రాక్టర్‌తో పనులు చేయించాలని లేనిపక్షంలో కాంట్రాక్టర్ టెండర్ రద్దు చేసి వేరే కాంట్రాక్టర్‌కు ఆ పనులను అప్పగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కన్నారావు,గవి సిద్దప్ప,అబ్దుల్ హమీద్,గాదిలింగప్ప,చికెన్ మాభాషా,నూరుల్లా, శ్రీధర్‌శెట్టి,వడ్డే ఎర్రిస్వామి,పీరన్న,వెంకటేష్,మంగన్న,వార్డుమెంబర్ వీరేష్,రంగన్న,మారెప్ప,శ్రీరంగ, అర్జున్, చిన్నలింగయ్య,డొక్క మారెప్ప,వరాల మల్లయ్య పలువురు పాల్గొన్నారు.

## విద్యాకానుకల పంపిణీ నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలి

**మంత్రాలయం,జూన్ 19,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న విద్యాకానుక,నాడు-నేడు పనులపై నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు థామస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక తహశిల్దా ్ర్ చంద్రశేఖర్‌కువినతిపత్రం అందజేశారు.ఈ సందర్బంగా థామస్ మాట్లాడుతూ విద్యాసంవత ్సరం ప్రారంభమైనా ఇప్పటివరకు నాడు-నేడు పనులు పూర్తికాకపోవడం బాధాకరమన్నారు.అధికారుల పర్యవేక్షణలోపం,కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా పనులు ముందుకు సాగడం లేదన్నారు.జగనన్న విద్యాకానుక కిట్లను ఇప్పటివరకు పూర్తిస్థాయిలో పంపిణీ చేయలేదన్నారు. నాయకులు రవితేజ,కృపావరం,జాన్,శివ,మల్లికార్జున,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభం

**కోడుమూరు,జూన్ 19, ప్రభాతవార్త :** 2023 - 24 విద్యా సంవత్సరానికి డిగ్రీ కళశాల విదార్థులకు అడ్మిషన్లు ప్రారంభం అయినట్లు స్థానిక వివేకానంద కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్ తెలిపారు. ఈ నెల 25 వతేది వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉంటుందని,జులై 4వ తేది నుంచి కళాశాల తరగతులను ప్రాంభం అవుతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్య మండలి ఆధ్వర్యంలో 4 సంవత్సరాల ఆన్‌లైన్ డిగ్రీ కొరకు ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. డిగ్రీ చదివే విద్యార్థులు నిర్ణీత సమయంలో అడ్మిషన్లు తీసుకోవాలని సూచించారు.

## వైకాపా ప్రభుత్వం పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషిచేస్తుంది

**కల్లూరు, జూన్ 19, ప్రభాతవార్త:** వైకాపా ప్రభుత్వం పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషిచేస్తుందని 29వ వార్డు కార్పొరేటర్ సంగాల సుదర్శన్‌రెడ్డి అన్నారు. శరీన్ నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ సంగాల సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా మంగలి లిఖీత, వై పద్మకీర్తిరెడ్డి, దాదేపోగు రీటాకు ప్రశంసపత్రాలను, బహుమతులను అందజేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాయకులు హుస్సేన్ అలం, పిడి బాషా, షేక్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో సిసిరోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**శిరివెళ్ల, జూన్ 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కామినేని పల్లె గ్రామంలో మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నట్లు గ్రామపంచాయితీ సర్పంచ్ మేర్వ నరసింహారెడ్డి పేర్కొన్నారు. కామినేనిపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రజలు సిసి రహదారి కావాలని కోరడం వల్ల అదికారుల దృష్టికి తీసుకెళ్లి ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అదేశాల మేరకు సిసి రోడ్డు నిమిత్తం ప్రతిపాదనలు సిద్దం చేసి వేగవంతంగా నిర్మాణం చేపట్టేందుకు భూమి పూజచేసినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి సహకారంతో గ్రామంలో అభివృద్ధి, సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో నాగేశ్వర్‌రెడ్డి, ఇతర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**బండిఆత్మకూరు, జూన్ 19, ప్రభాతవార్త:** ప్రతిఒక ్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధులబారిన పడకుండా ఉండాలని పార్నపల్లె సర్పంచ్ షబ్బీర్ అహమ్మద్, ఉప సర్పంచ్ రామలింగేశ్వర్‌రెడ్డి, పంచాయితీ సెక్రెటరీ వెంకటరాముడు తెలిపారు. మండలంలోని పార్నపల్లె గ్రామంలో సోమవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గ్రామంలో మురుగునీరు నిల్వ ఉండకుండా పారుదల ఏవిధంగా పారాలో పారిశుద్ ్యకార్మికులతో శుభ్రం చేయించి గ్రామంలో అన్ని వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు గ్రామ అభివృద్ధికి తోడ్పాడాలని, చెత్తాచెదారాన్ని ఎక్కడికక్కడే పడివేయకుండా పరిశు భ్రత పాటించి సహకరించాలని కోరారు. ఇఒఆర్డీ శ్రీనివాసులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

**శిరివెళ్ల, జూన్ 19, ప్రభాతవార్త:** ఆళ్ ్లగడ్డ నియోజకవర్గంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో రాహుల్ గాంధీ 52వ జన్మదిన వేడుకలను ఆళ్లగడ్డ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పుల్లయ్య ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు యువకులు,మండల కన్వీనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్‌చేసి పార్టీ కార్యకర్తలకుపంచిపెట్టారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చాకలి పుల్లయ్య మాట్లాడుతూ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు సుమారు 4 వేల కిలోమీటర్లు భారత్ జోడో యాత్ర ద్వారా దేశంలో ఉన్న పేద, బడుగు, బలహీనవర్గాల సమస్యలు తెలుసుకొని వారికి అండగా ఉంటామని ధైర్యాన్ని ఇచ్చిన గొప్ప నాయకుడు రాహుగాంధీ అని పేర్కొన్నారు. నేడు కేంద్రంలో, రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని కేంద్రం రాష్ట్ర పథకాల్లో పట్టించుకోవడంలో ఉన్న శ్రద్ద వాటి అమలుచేయడంలో లేదని ఏద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో రాహుల్‌గాంధీ ప్రధాని అవుతారని పుల్లయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో నంద్యాల యూత్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సికిందర్‌భట్, నాసరయ్య, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చిన భూములకు భూమి చూపాలి

**ఆత్మకూరు,జూన్ 19,ప్రభాతవార్త:** నందికొట్కూరు నియోజకవర్గంలోని మిదుతూరు గ్రామానికి చెందిన దళితులకు, బీసీలకు పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చిన ఇంత వరకు భూములు చూపించలేదని వెంటనే భూములు వ్యవసయ సంఘం జిల్లా నాయకులు నరసింహ్మనాయక్, కర్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఆర్డీఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 1996లో అలగనూరు గ్రామ పొలిమేరలో 40 మంది దళిత కుటుంబాలకు, బీసీలకు 6 మందికి పట్టాలిచ్చారని అయితే ఇంత వరకు భూములు ఇవ్వలేదని వారు తెలిపారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పంధించి వెంటనే భూములు చూపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్, రైతు సంఘం మండల అధ్యక్షులు మహబాష తదితరులు పాల్గొన్నారు.

## పంట కాలువల నిర్మాణం పూర్తి చేసి సాగునీరందించాలి

**దేవనకొండ,జూన్ 19,ప్రభాతవార్త :** హంద్రీనీవా ద్వారా పంట కాలువల నిర్మాణ పనులు పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె మద్దిలేటిశెట్టి తెలిపారు. సోమవారం సిపిఐ ఆద్వర్యంలో హంద్రీనీవా స్థిరీకరణ పనుల వేగవంతం కోసం పెండింగ్‌లో ఉన్న హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేయాలనే డిమాండ్లతో తహశీల్దార్ కార్యాలయం ముందు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని సిపిఐ మండల కార్యదర్శి నర్సారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హంద్రీనీవా కాలువల ద్వారా మండలంలోని చెరువులన్నింటినీ నింపాలన్నారు. ఇప్పటివరకు హంద్రీనీవా కాలువ ద్వారా సాగునీరు అందని గ్రామాలకు హంద్రీనీవా నీటిని అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం వేదావతి ప్రాజెక్టు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. గుండ్లకొండ దగ్గర ప్రధాన కాలువపై స్లూయిజ్ ఏర్పాటు చేసి ఎత్తిపోతల ద్వారా పి కోటకొండ గ్రామాల వరకు ఉన్న ఆయకట్టు రైతులకు సాగునీరు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ,ప్రజా సంఘాల నాయకులు వెంకటేశ్వర్లు,మధు, సుల్తాన్, మహదేవ, రామాంజి,శ్రీనివాసులు,రాజన్న,శంకర్,కోదండ, మనోజ్,మధు, జయన్న,గోవిందు, రంగస్వామి, కోమేష్, వీరాంజనేయులు,రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- జెడ్పీటిసి పుల్యాల దివ్య**

**పగిడ్యాల, జూన్ 19,ప్రభాతవార్త :** విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యావంతులుగా రాణించాలనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య అన్నారు. స్థానిక జెడ్పీపాఠశాలలో సోమవారం పాఠశాల ప్రధానోపధ్యాయులు మదుసూధనరావు జగనన్న కిట్లను విద్యార్థులకు జెడ్పీటిసి, సర్పంచ్ పెరుమాల శేషన ్న, ఎంఈఓ సుబభన్,ఎంఈఓ -2 వై.మురళీమోహన్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయించారు. పాఠశాల ప్రధానోపధ్యాయులు మధుసూధనరావు అధ్యక్షతన జరిగిన కార్యాక్రమంలో జెడ్పీటీసి పుల్యాల దివ్య మాట్లాడుతూ విద్యార్థుల విద్యాబివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యార్థులకు టెస్టుపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, యూనిఫాం, బూట్లు, నాడు -నేడు కిందపాఠశాలలో అన్నివసతులు ఏర్పాటు చేయడం, గోరుముద్ద, అమ్మవడి మొదలగు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. కావున విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి రావాలనీ జెడ్పీటీసి పుల్యాల దివ్య అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి సుభాన్, సర్పంచ్ పెరుమాల శేషన్న, పిడి కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు'

**కల్వటాల(కొలిమిగుండ్ల), జూన్ 19, ప్రభాతవార్త :** మండలంలోని కల్వటాల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రామ్‌కో పరిశ్రమలో పని చేస్తున్న తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లాకు చెందిన ఇబ్రహీం తీవ్రంగా గాయపడిన విషాదకర ఘటన సోమవారం ఉదయం చోటు చేసుకుంది. డ్యూటీ ముగించుకొని జమ్మలమడుగు వైపు మోటార్‌సైకిల్‌పై వెళుతున్న ఇబ్రహీం ఉన్నట్టుండి ఫిట్స్ రావడంతో కింద పడిపోయాడు. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాఇ. స్థానికులు అతన్ని చికిత్సనిమిత్తం తాడిపత్రి అక్కడి నుండి అనంతపురం తరలించారు.

## కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

**- ఎంపిడిఓ ఆంటోని**

**హొలహర్వి,జూన్ 19,ప్రభాతవార్త :** ప్రభుత్వం అమలు చేసిన కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు మద్యాహ్న భోజనం అందించాలని ఎంపిడిఓ ఆంటోని అన్నారు. సోమవారం హొలహర్వి మండల పరిషత్ పాఠశాలలో మద్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. అలాగే పాఠశాలలో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న జగనన్న గోరుముద్ద,మద్యాహ్న భోజనం సక్రమంగా అమలు చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. ప్రభుత్వం అందించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించాలని సూచించారు. వంట చేసే ప్రదేశంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆహారం కలుషితం కాకుండ చూడాలన్నారు. భోజనంలో నాణ్యత లోపిస్తే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను భోదించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం రికార్డులు పరిశీలించారు.

## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**- ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి మోహన్ నాయక్**

**ఆలూరు,జూన్ 19,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెట్టిన నాడు-నేడు పనులు,విద్యాకానుకల పంపిణీపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో సోమవారం స్పందనలో ఆలూరు తహశీల్దార్ విజయ్‌కుమార్‌కు ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి మోహన్ నాయక్,దుర్గానాయక్‌లు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న నాడు-నేడు పథకాన్ని అధికారులు కిందిస్థాయిలో పూర్తిగా నీరుగారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనా కూడా ఇప్పటివరకు గత ఏడాది మొదలు పెట్టిన పనులు పాఠశాలలో పూర్తికాకపోవడం,పనులు నత్తనడకన జరగడం చాలా భాదాకరమన్నారు. కాంట్రాక్టర్లు, అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల పనులు ముందుకు సాగకుండ నత్తనడకన సాగుతున్నాయని వారు మండిపడ్డారు. పనులు చేపట్టకుండ నిర్లక్ష్యం వహిస్తున్న వారిని గుర్తించి అట్టి వారిపై చర్యలు తీసుకోవాలని,త్వరితగతిన పనులు పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇంకా కిట్లకు సరిపడే వస్తువులు ఇవ్వలేదని వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. స్పందించిన తహశీల్దార్ ఖచ్చితంగా ఫీల్డ్ లెవల్‌లో తిరిగి విద్యార్థులకు ఇబ ్బందులు లేకుండ అందచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు మల్లినాయక్, దుర్గానాయక్,రవితేజ తదితరులున్నారు.

## నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులను ఆదుకోండి

**దేవనకొండ,జూన్ 19,ప్రభాతవార్త :** నకిలీ విత్తనాల వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అలాగే నకిలీ విత్తనాల వ్యాపారాన్ని అడ్డుకోవాలని సిపిఎం నాయకులు వీరశేఖర్,అశోక్, యూసుఫ్‌భాషలు డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బోర్లు,బావులు,చెరువుల కింద హంద్రీనీవా కాలువల ద్వారా సాగు చేసుకుంటున్న రైతులు వందలమంది పత్తి విత్తనాలు నాటారని అయితే నకిలీ పత్తి విత్తనాల వలన కొన్ని మొలవక మరికొన్ని మొలకెత్తినా మొక్కలు మొత్తం ఎర్రగా ఎర్రబారి ఉపయోగం లేకుండపోతున్నాయని కావున నకిలీ పత్తి విత్తనాలు అమ్మిన వ్యాపారులు,కంపెనీపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఆర్‌బికెల ద్వారా విత్తనాలు,మందులు సరఫరా చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు,సిబ్బంది మండలంలో ఉచితంగా భూసార పరీక్షలు నిర్వహించి ఆయా భూములకు తగ్గట్టు పంటలు వేసుకునేలా రైతులని చైతన్యం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు రామాంజనేయులు, రంగడు, మల్లికార్జునలు పాల్గొనా ్నరు.

## విలేకర్లపై దాడులు అమానుషం

**హొళగుంద,జూన్ 19,ప్రభాతవార్త :** విలేకర్లపై దాడులు చేయడం అమానుషమని ఏపియుడబ్ల్యుజె నాయకులు హెచ్ విరుపాక్షి,నాగరాజు,ముదుస్సర్,మంజునాథ్‌లు అన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హుసేన్‌సాబ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పత్తికొండ పట్టణంలో వార్త కవరేజ్‌కు వెళ్లిన ఆంధ్రజ్యోతి విలేకరి రాజేష్‌పై వైసిపి గూండాలు దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పత్తికొండ మండలం హోసూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న టీచర్ విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని దీంతో విద్యార్థినీలు బడికి వెళ్లమని తల్లిదండ్రులకు చెప్పి వాపోయారన్నారు. ఈ విషయంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి ఫిర్యాదు చేసిశారని అయితే ఇదే విషయాన్ని పత్తికొండ ఆంధ్రజ్యోతి రిపోర్టర్,ఏపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్‌గౌడ్ పత్రికలో కథనం ప్రచురించడం జరిగిందన్నారు. సోమవారం ఉపాధ్యాయుడు వికృత చేష్టలు అనే శీర్షిక ప్రచురితమైందన్నారు. అదే గ్రామానికి చెందిన కొంతమంది వైసిపి నాయకులు ఆంధ్రజ్యోతి రిపోర్టర్‌పై దాడికి పాల్పడ్డారని అలాగే ఇతర మీడియా రిపోర్టర్ల సెల్‌ఫోన్‌లు లాక్కోవడం దుర్మార్గమన్నారు. ఈ దాడికి పాల్పడిన సంబంధిత వైసిపి నాయకులపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని ఏపియుడబ్ల్యుజె తరుపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లార్తి అర్జున్,మహేష్ తదితరులున్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి

ఆత్మకూరు,జూన్ 19,ప్రభాతవార్త: ప్రతి విద్యార్థి పట్టుదల, క్రమశిక్షణతో చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలని ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనువాసులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంచి ప్రతిభ కనపరచిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు పురస్కారం కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలలో మంచి మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచిన బి.ఆసిన్‌కు రూ.3వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన సాయినాథ్‌రెడ్డికి రూ.1000లతో పాటు ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేశారు. ప్రభుత్వం విద్యకు ఇస్తున్న ప్రాదాన్యతను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో విద్యా కమిట చైర్మన్ శివరామిరెడ్డి, ఉపాధ్యాయులు జవహార్‌నాయక్, శోభన్‌బాబునాయక్, దాసు, ప్రదీప్, వలిబాష, రమణ, పుష్పలత, సంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హక్కులపై అవగాహన పెంచుకోవాలి

హొలహర్వి,జూన్ 19,ప్రభాతవార్త

బాలికలు రాజ్యాంగ పరంగా లభించే హక్కులపై అవగాహన కలిగి ఉండాలని మహిళా సంరక్షణ కార్యదర్శి శాంతి అన్నారు. బాలికల దినోత్సవం సందర్భంగా సోమవారం గూళ్యం గ్రామంలో జిల్లా ఉన్నత పాఠశాలలో బాలికలకు హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యాహక్కును వినియోగించుకుని ప్రతిఒక్కరు చదువుకోవాలని కోరారు. విద్యతోనే బాలికలకు ఉన్నతమైన భవిష్యత్తు ఉంటుందన్నారు. దిశ చట్టం గురించి ఆమె వివరించారు. విద్యార్థినీలు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందన్నారు. క్రీడల్లో గుడ్ టచ్..బ్యాడ్ టచ్‌ల..గురించి ఆమె వివరించారు. రక్షణ చట్టాలపై అవగాహన ఉంటే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవడం సాధ్యం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,అంగన్‌వాడి కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్లికార్జున ఎవరి కోసం - అ రిజ్వావాయరు మాకు వద్దు



**నంద్యాల, జూన్ 19, ప్రభాతవార్త ప్రతినిధిః** మల్లికార్జున రిజర్వాయరు ఎవరి కోస ం ఏర్పాటు చేస్తున్నారు. మీ జీవనాదరమైన పొలాలను ఓర్వకళ్ళ వారి కోసం ఎందుకు పనంగ పెట్టాలి. మిడుతూరులో రాంభూపాల్‌రెడ్డి పెత్తనము ఏమిటి మా ప్రాణాలు పోయిన సరే మా భూములను మల్లికార్జున రిజర్వాయకు ఇవ్వమని మిడుతూరు రైతులు జిల్లాకలెక్టరుతో వాగ్వివాదానికి దిగారు. ఓర్వకల్లు, మిడుతూరు మండలాల మధ్యలో నిర్మిస్తున్న మల్లిఖార్జున రిజార్వాయర్ సంబంధించిన పనులు వెంటనే అపివేయాలని మిడుతూరు మండలానికి చెందిన వందలాది మంది రైతులు సోమవారం ఛలో కలెక్టరేట్ కార్యాలయ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా స్పందన కార్యక్రమంలో ఉన్న కలెక్టర్‌ను కలిశారు. ఈసందర్భంగా రైతులు కలెక్టరుతో వాగ్వివాదానికి ఒకపక్షంలో దిగారు. దింతో అక్కడే ఉన్న ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి కలుగజేసుకొని రైతులను సముదాయించే యత్నం చేశారు. దీనికి రైతులు ససేమిరా ఒప్పుకోలేదు. ఒకానొక సమయంలో ఓర్వకల్లు మండలానికి నీటిని అందించడానికి మిడుతూరు గ్రామ రైతుల జీవనాధారమైన భూములను ఎలా అప్పగించాలంటూ అవేశంగా అన్నారు. మిడుతూరు మండలంలో పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పెత్తనం ఏమిటంటూ అవేశంగా ఊగిపోయారు. **రిజర్వాయర్ నిర్మాణం పనులకు కమిటీ వేస్తాం కలెక్టరు:** ఓర్వకల్లు, మిడుతూరు మండలాల మధ్యలో నిర్మించనున్న మల్లిఖార్జున రిజర్వాయర్ నిర్మాణ పనులకు సంబంధించి సర్వే పనులు ప్రాథమిక దశలో ఉన్నాయని అందుకోసం ఒక కమిటీని ఏర్పాటు చేసా్తమని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ చెప్పారు. సోమవారం మిడుతూరు మండలానికి చెందిన వందలాది మంది రైతులు ఛలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అక్కడ రైతులు తమ వాణిని వినిపించడానికి యత్నంచగా అడ్డుకోవడంతో రైతులు కదంతొక్కారు. రైతుల తరుపున నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి కలెక్టరు దృష్టికి రైతుల గోడును వినిపించారు. ఈసందర ్భంగా కలెక్టరు కలుగజేసుకొని మల్లిఖార్జున రిజర్వాయర్ పనులు నేటికి సర్వే దశలోనే ఉన్నాయని మీ వాణిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన చెప్పారు. మీరు ఒప్పుకోకపోతే అక్కడ రిజర్వాయర్ నిర్మాణం జరగదని ఆయన చెప్పారు. దాదాపు 16 టిఎంసిల నీటి నిల్వ సామార్థ్యంతో మల్లిఖార్జున రిజర్వాయర్ సర్వే పనులు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. ఇంకా సర్వే పూర్తి కాలేదు, మీరు ఎందుకు అందోళన చెందుతున్నారో అర్థంకావడం లేదన్నారు. సర్వే పనులు ప్రాథమిక దశలోనే ఉన్నాయని ఏవరు అధైర్యపడాల్సి న అవసరం లేదన్నారు. రిజర్వాయర్ ఎక్కడ నిర్మించాలన్నది ఇంకా పూర్తికాలేదని ఆయన చెప్పారు. రిజరా వ్యాయర్ నిర్మాణ పనులకు సంబంధించి ప్రజాప్రతినిధులు, స్థానిక రైతులు రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి స్థానిక రైతులు ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపుతామని కలెక్టరు చెప్పడంతో రైతులు అందోళనను విరమించుకున్నారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టరు టి నిశాంతి, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరమణయ్య, ఎస్ఆర్‌బిసి ఈఈ శివకుమార్‌లు పాల్గొన్నారు.

# గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, జూన్19, ప్రభాతవార్త:** మండలంలోని పసుపల గ్రామ సచివాలయం పరిధిలో గల మజరా గ్రామాలైన చిన్నరాజుపాలెం, చిన్నరాజుపాలెంతండా గ్రామాల్లో మూడవ రోజు గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయా గ్రామాలకు చేరుకోగానే పెద్దఎత్తున వైఎస్సార్‌సిపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూనే ప్రభుత్వ సంక్షేమ పథకాలతీరును ప్రజల నుంచే స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలోని ప్రధాన సమస్యలు ఏమైనా ఉన్నాయా అంటూ గ్రామ ప్రజలతోనే స్వయంగా తెలుసుకోవడమే కాకుండా ఆ ప్రధాన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల ప్రచారంలో ఏమైతే హామీ ఇచ్చామో ఆ హామీలను తూచ తప్పకుండా అమలుచేసి మాట నిలబెట్టుకున్నామని ఇప్పటికే 95శాతం మేర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు మరియు ప్రభుత్వ పనితీరు తెలుసుకోవడానికి ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి, ప్రతి పట్టణానికి, ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడమే కాకుండా ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ఈ వైసీపీ ప్రభుత్వంలో అందడం జరుగుతుందని అదే టీడీపీ ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో పేద ప్రజల నుంచి డబ్బులు వసూళ్ల చేయడమే కాకుండా కేవలం ప్రభుత్వ సంక్షేమ ఫలాలు టీడీపీ కార్యకర్తలకు, నాయకులకు అందాయని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి పేదవాడికి పార్టీలకు అతీతంగా ప్రభు త్వ సంక్షేమ ఫలాలు అందాలంటే ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా మళ్లీ మనమంతా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె మండల ఎంపిడివో శివరామయ్య, ఎంపిపి మానసవీణ, బనగానపల్లె మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ సన్నల జనార్ధన్‌రెడ్డి, చిన్నరాజుపాలెంతండా గ్రామ సర్పంచ్ లక్ష్మిబాయి, పసుపల గ్రామ సర్పంచ్ మోహన్, ఎంపిటిసి మహేశ్వరమ్మ, యాగంటిదేవస్థాన పాలక మండలి చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, వైసీపీ నాయకులు ఈశ్వర్ నాయక్, దత్తు, చిన్నరాజుపాలెంతండా గ్రామ వైసీపీ నాయకులు పాపన్న, పెద్దమద్దిలేటి, చిన్నగుర్రప్ప, హనుమంతు, రామమౌలాలి, డాక్టర్ సుభాష్, మౌలాలిగౌడ్, వలిసాహెబ్, వార్డుమెంబర్ రఫి, ఉప్పరి బాలకృష్ణ, హుసేని, పెద్దసిద్దయ్య, ఆంజనేయులు, కె. ప్రసాద్, చాకలి ప్రసాద్, దస్తగిరి, సిద్దయ్య, మద్దిలేటి, వెంకటరాముడు, రఘురాముడు, పెద్దపెద్దయ్య, చిన్నరాజుపాలెంతండా గ్రామ వైసీపీ నాయకులు రమేష్ నాయక్, శంకర్‌నాయక్, సుబ్బా నాయక్, మంగునాయక్, శ్రీరామ నాయక్, చంద్రశేఖర్ నాయక్, మిథ్యానాయక్, మండల అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాం - ఎమ్మెల్యే

**చాగలమర్రి, జూన్19, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అప్పటి పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ పూర్తిగా నెరవేర్చామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు. సోమవారం చాగలమర్రి పట్టణంలోని 2వ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు వైసీపీ రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి షేక్ బాబులాల్, ఎంపిపి వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డిలు, నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలన్ని నెరవేర్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనని ఇంకా ఎవరికైనా సమస్యలు ఉన్నట్లయితే స్తానిక నాయకుల దృష్టికాని, తమ దృష్టికికాని తీసుకురావాలని ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అధికారులు చిత్తశుద్దితో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహమ్మద్ సోహేల్, మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి, మండల కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, చక్రంబీడి అధినేత షబ్బీర్, సింగిల్‌విండో అధ్యక్షుడు దస్తగిరి, నాయకులు వెంకటరమణ, రమేష్‌రెడ్డి,



ఆర్ఎస్ఎస్ రమణ, నాగేంద్ర కుమార్, ఐడియా బాబు, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి, పగిడ్యాల బాబు, ఇబ్రహీం, కొండయ్య, మదార్‌వలి, బురానుద్దీన్, బొల్లవరం శ్రీనివాసరెడ్డి, జగదీశ్వరరెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ జావీద్, నాయకులు, కార్యకర్తలు, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపిడివో మహబూబ్ దౌలా, ఏవో రంగనేతాజీ, ఎంఈవో అనురాధ, ఏఈలు కొండారెడ్డి, షాజహాన్, షఫివుల్లా, ఈవో సుదర్శన్‌రావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మడమ తిప్పని వ్యక్తిత్వం.. పాలనలో సంక్షేమం- ఆర్థర్



**జూపాడుబంగ్లా, జూన్ 19 ప్రభాతవార్త :** 14 ఏళ్ల క్రితం అప్పటి ముఖ్యమంత్రి, దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమారునిగా మాత్రమే జగన్‌మోహన్‌రెడ్డి అందరికీ తెలుసునని, నన్ను అణచివేయాలని చూస్తే పడిలేచిన కడలి కెరటంలా పైకి ఎగిసిపడతానని, గోడకు కొట్టిన బంతిలా వేగంతో తిరిగి వస్తానని అన్న జగన్ ఆ మాటాలన్ని నిజం చేసుకున్నారని నందికొట్కూరు ఎంఎల్ఏ తొగూరు ఆర్థర్ అన్నారు. మండలంలోని మండ్లెం గ్రామంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ సంక్షేమ పథకాల బుక్‌లెట్ లబ్ధిదారులకు అందజేశారు. గడపగడపకు వెళ్లి ప్రతి ఒక్కరితో మాట్లాడుతూ గత ప్రభుత్వానికి, వైఎస ఆర్ ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించారు. అలాగే స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని అక్కడిక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మ విశ్వాసమే ఆయుగా దేశంలోనే ఆదర్శ సిఎంగా ఎదిగారన్నారు. కు ట్రలు, కుతంత్రాలు, మోసాలు, తపుడు ప్రచారాలు, గత టిడిపి ప్రభుత్వ అవినీతి, అక్రమాలు ఎదుర్కొని పోరాట యోధుడుగా ఎదురు నిలిచారన్నారు. ప్రజలకిచ్చిన మాట కోసం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, పరిస్థితులు సహకరించక పోయినా .సంకల్పబలంతో ముందుకు సాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ పుల్లయ్య యాదవ్, సిఐ సుధాకర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ సుబ్రమణ్యం శర్మ, ట్రాన్స్‌కో ఎఈ రామాచారి, ఎపిఎం అంబమ్మ, ఏపిఓ గౌరీ బాయి, పశుసంవర్థక శాఖ వైద్యాదికారి పావనిరెడ్డి, ఎస్సీఎస్టి మానిటరింగ్ కమిటీ సభ్యులు దిలీప్‌రాజు, గ్రామ నాయకుడు భాష్కరరెడ్డి, శివానందరెడ్డి, దేవసాయం, సర్పంచ్ బాలమద్దిలేటి, జంగాల పెద్దన్న, కరుణాకరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సారధి..పథకాల రారాజు సిఎం జగన్ : పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



**తుగ్గలి, జూన్ 19, ప్రభాతవార్త :** సంక్షేమ సారధి..పథకాల రారాజు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు వైసిపి నాయకులు మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ నాగభూషణంరెడ్డి, సర్పంచ్ మనింద్ర, ఎంపిటిసి లక్ష్మీదేవి, స్థానిక వైసిపి నాయకులు కొట్టాల వెంకట్రాముడు, కోటిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లాలెన్న, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు మరింతమంది నాయకులు పూలమాలలు వేసి డప్పు వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బిసి కాలనీ వెనకాల ఉన్న ఇళ్లపై వెళ్లిన విద్యుత్ వైర్లను తొలగించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ లైన్‌ను తొలగిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకోవాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రతి గడపలో కూడా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండడంతో పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్తేజం కనిపిస్తోందన్నారు. మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్, సచివాలయ మండల అధ్యక్షుడు హనుమంతు, వైస్ ఎంపిపిలు మల్లికార్జునరెడ్డి, ఎర్రనాగప్ప, వక్ఫ్‌బోర్డు చైర్మన్ హుస్సేన్, వైసిపి నాయకులు రాతనమోహన్‌రెడ్డి, ఉమా మహేశ్వరరెడ్డి, తుగ్గలి మోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రామచంద్రరెడ్డి, రంగనాథరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, రాంకొండ సుధాకర్‌రెడ్డి, శభాష్‌పురం రాఘవరెడ్డి, నునసరాల రంగారెడ్డి, రామకొండ చంద్రశేఖర్‌రెడ్డి, శభాష్‌పురం రవి, మార్‌ెళ్ల సుధాకర్ రెడ్డి, లింగన్న, ముక్కెళ్ల వెంకటేష్, లక్ష్మణస్వామి, చెన్నంపల్లి రంజాన్, సుభాన్, జొన్నగిరి పక్కీరప్ప, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, వాలంటరీలు పాల్గొన్నారు.

# విద్యాకానుక కిట్లు పంపిణీ చేసిన ఎంఎల్ఏ

**తుంగభద్ర(మంత్రాలయం), జూన్ 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తుంగభద్ర గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విధా ్యర్థులకు ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి సోమవారం జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ప్రభుత్వంవిద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు చెప్పారు. సుమారు 750 మంది మంది విధ్యార్థులకు అ కిట్లు పంపిణీ చేశామన్నారు. రూ.కోట్ల నిధులు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలలను ప్రవేట్ పాఠశాలలకు ధీటుగా తయారు చేస్తున్నట్లు తెలిపారు. విద్యాకానుక కిట్లతో పాటు దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన నితిన్, హరీష్, శివకుమార్‌రెడ్డి అనే విధ్యార్థులకు ప్రోత్సాహక బహుమ తులను అందజేశారు. కాబట్టి విధ్యార్థులు కష్టపడి చదివి



తలిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరుప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాక్షించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# జెఈఈ అడ్వాన్స్‌డు ఫలితాల్లో నంద్యాల విద్యార్థుల సత్తా

**నంద్యాల విద్య, జూన్ 19, ప్రభాతవార్తః** జాతీయ స్థాయిలో జేఈఈ అడ్వాన్స్‌డు ఫలితాల ర్యాంకులు విడుదల చేశారు. దీంతో నంద్యాల, కర్నూలు విద్యార్థులు సత్తా చాటారు. అత్యధిక ర్యాంకులు సాధించి నంద్యాల జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. నంద్యాల సంజీవ నగర్‌కు చెందిన రాంమనోజ్‌కుమార్‌రెడ్డి 139వ ర్యాంకు సాధించారు. డోన్‌కు చెందిన హర్షవర్ధన్ 263వ ర్యాంకు సాధించారు. నంద్యాల బొమ్మలసత్రానికిచెందిన యశ్వితరెడ్డి 311వ ర్యాంకు సాధిచారు. శిరివెళ్ళ మండలం యర్రగుంట్లకు చెందిన షేక్ కోదూరు అషీఫ్ 951వ ర్యాంకు సాధించారు. కర్నూలు ఎన్‌జిఓ కాలనీకి చెందిన బ్రన్హమ్‌రెడ్డికి 97వ ర్యాంకు సాధించారు. ఈఫలితాల సాధనకు నంద్యాల, కర్నూలు జిల్లాల విద్యార్థుల ప్రతిభ తేటతెల్లం అవుతుందని, నంద్యాల జిల్లాలలో జేఈఈలో అత్యధిక ర్యాంకులు సాధించడం ఎంతో గర్వకారణంగా ఉందని విద్యాభిమానులు పేర్కొంటున్నారు.

# ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులుగా వినోద్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక





**కోవెలకుంట్ల, జూన్ 19, ప్రభాతవార్తః** కోవెలకుంట్ల మండల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం అందరు కలిసి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. అందులో అధ్యక్షులుగా వికాస్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ వినోద్‌కుమార్‌ను అధ ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం ఉదయం సప్తగిరి పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలల కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఇందులో అధ్యక్షులుగా వికాస్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ వినోద్ కుమార్, సెక్రెటరీగా ఆదర్శస్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసులు, ట్రెజరర్‌గా సప్తగిరి పాఠశాల కరస్పాండెంట్ సప్తగిరి నాగేశ్వర్‌రెడ్డి, గౌరవాధ్యక్షులుగా రాంభూపాల్‌రెడ్డి, వైస్ ప్రసిడెంట్‌గా జ్యోతి స్కూల్ కరస్పాండెంట్ సవీత్‌రెడ్డి, జాయింట్ సె క్రెటరీగా చిదానంద స్కూల్ కరస్పాండెంట్ గురుస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పలు శాఖల అధికారులు బాధ్యతల స్వీకరణ



**చాగలమర్రి, జూన్19, ప్రభాతవార్త:** చాగలమర్రి మండలంలోని కస్తూర్బా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా సునీత సోమవారం బాధ్యతలు చేపట్టారు. అలాగే మండల సర్వేయర్‌గా మద్దిలేటి, అదనపు ఎంఈవోగా నైముతుల్లాలు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తామని వారు తెలిపారు.

# రామళ్లకోటలో ఉపాధి గ్రామసభ రసా..భసా



**వెల్దుర్తి, జూన్19, ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలో నిర్వహిస్తున్న 16వ రౌండ్ సామాజిక తనిఖీలో భాగంగా రామళ్లకోట గ్రామంలో సోమవారం ఉపాధిహామీ పనులకు సంబంధించి గ్రామ సర్పంచ్ నిర్మల అధ్యక్షతన గ్రామ సభను సోషల్ ఆడిట్ అధికారులు నిర్వహించారు. 1.4.2022 నుంచి 31.3.2023 వరకు జరిగిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ అధికారులు గ్రామంలో సామాజిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామసభలో గ్రామసర్పంచ్ నిర్మల, వైకాపా నాయకులు మాధవస్వామి, గ్రామస్తులు గొల్లఆంజనేయులు, ఎం.పార్థుడు, ప్రసాద్, రాజు, వెంకటేశ్వర్లు, స్వాములు, బి.టి.నాయుడు, మద్దిలేటి, గ్రామపెద్దలు, ప్రజలతో కలిసి సోషల్ ఆడిట్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. తమ గ్రామంలో ఉపాధిహామీ పనులను ఒకే ఫీల్డుఅసిస్టెంట్ గత 15 సంవత్సరాలుగా ఉపాధి పనులు చేయిస్తున్నాడన్నారు. అయితే అతను ఒక వర్గానికి మాత్రమే పనులు కల్పిస్తున్నారని ఆరోపించారు. దీంతో గ్రామంలో గొడవలు జరిగే పరిస్థితులు ఉన్నాయన్నారు. జాబ్‌కార్డు లేని వారికి జాబ్‌కార్డు ఇప్పించేందుకు ఒక్కొక్కరి దగ్గర రూ.1 వెయ్యి వసూలు చేస్తున్నారని, అదేవిధంగా ఉపాధికూలీల చెల్లింపులో ఇప్పించుకుంటున్నాడని వారు ఆరోపణలు చేశారు. గ్రామంలో దాదాపుగా రూ.1.90లక్షల ఉపాధిపనులు జరిగినట్లు అధికారుల ద్వార తెలిసింది. మరిన్ని ఆధారాలతో ఓపెన్ ఫోరంలో ఫిర్యాదు చేస్తారని సమాచారం. తమ గ్రామ ఉపాధిహామీ ఫీల ్డ అసిస్టెంట్‌ను తొలగించాలని డ్వామా పిడికి గ్రామసర్పంచ్, గ్రామస్తులు వ్రాసుకున్న ఫిర్యాదు లేఖను సోషల్ ఆడిట్ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ రాజునాయక్, టిఏ రాజశేఖర్, డిఆర్‌పి ఓబులేసు, వైకాపా నాయకులు మాధవస్వామి, రాధాక్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ట్రాఫిక్ ఎస్ఐ మృతి



**ఆదోనిటౌన్, జూన్19, ప్రభాతవార్త ;** పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ప్రేమకాంతప్ప ఆదివారం అర్ధరాత్రి గుండెపోటుకు గురై మృతిచెందాడు. దీంతో పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లోని పోలీసులు, అధికారులు దిగ్భ్రాంతికి గురయ్యారు. గత రాత్రి ఇంట్లో గుండెపోటుతో మరణించారని, ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందాడని బంధువులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ప్రేమకాంతప్ప సొంత గ్రామం ఆలూరు మండలంలోని మరకట్టు గ్రామమని, ఉదయం మృతదేహాన్ని స్వగ్రామమైన మరకట్టుకు తరలించారు. మృతి పట్ల డీయస్పీ శివనారాయణస్వామి, సీఐలు పార్థసారథి, శ్రీనివాసనాయక్, విక్రమసింహా, నరసింహరాజు, ఎస్ఐలు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



**ఆదోనిలీగల్, జూన్19, ప్రభాతవార్త ;** ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ 54వ జన్మదిన వేడుకలను సోమవారం స్థానిక మైనార్టీ కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆదోని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దేవిశెట్టి ప్రకాష్, కార్యకర్తల సమక్షంలో కేకు కట్ చేసి రాహుల్‌గాంధీకి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవిశెట్టి ప్రకాష్ మాట్లాడుతూ భారతదేశంలో గాంధీ కుటుంబానికి ఉన్న విలువలు అందరికీ తెలిసిందే. అలాంటి కుటుంబంలో జన్మించిన రాహుల్‌గాంధీ ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉన్నారన్నరు. ఇప్పుడున్న భారతదేశ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్న ప్రభుత్వాలను ఎదిరించి దేశ ప్రజలందరూ కలిసి ఉండాలని ఉద్దేశ్యంతో తనకు ప్రాణహానీ ఉందని తెలిసి ఎన్నో ఇబ్బందులు వచ్చినా చలిని సైతం, వర్షాన్ని సైతం, ఎండను సైతం లెక్కజేయకుండా భారత్ జోడో యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుని, రాహుల్‌గాంధీని పీఎంను చేసుకుందామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు జయరామ్, యువజన కాంగ్రెస్ నాయకులు తాయన్న, మైనార్టీ ఉపాధ్యక్షులు ఎహసేన్‌బాషా, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఖలందర్, సీనియర్ నాయకులు శ్రీధర్, మండలాధ్యక్షుడు నెట్టేకల్ హనుమంతు, ఉపాధ్యక్షుడు కుప్పగల్ అయ్యన్న, నాగరాజు, వలీబాషా, నెట్టేకల్ నాగరాజు, దొడ్డనగేరి అయ్యప్ప, బల్లేకల్ నారాయణ, నాగిరెడ్డి, లక్ష్మన్న, చిన్న, నీలకంఠ, గురుస్వామి, లక్ష్మన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకే జగనన్న ఆణిముత్యాలు : ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



**పత్తికొండ, జూన్ 19, ప్రభాతవార్త :** విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకే జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం చేపట్టారని నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషమన్నారు. చదువుతోనే పేద, మధ్య తరగతి ప్రజల జీవితాల్లో మార్పు సాధ్యమవుతుందన్నారు. జగనన్న ఆణిముత్యాలకు ఎంపికైన విద్యార్థులకు ఎమ్మెల్యే నగదుతో పాటు ప్రశంసపత్రాలు, మొమెంటోను అందచేశారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నాగరత్నమ్మ, ఎంపిపి నారాయణదాస్, జడ్‌పిటిసి, ఎంపిపి, ఎంపిటిసి నీలకంఠ, మండల కన్వీనర్ కారం నాగరాజు, శ్రీరంగడు, పల్లె ప్రతాపరెడ్డి, రామచంద్ర తదితరులున్నారు. హైస్కూల్ హెచ్ఎం, విద్యాకమిటీ చైర్మన్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పందనతోనే సత్వర న్యాయం : జిల్లా ఎస్పీ

- విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం.....
- స్పందన కార్యక్రమానికి 109 ఫిర్యాదులు....




**కర్నూలు క్రైమ్, జూన్, 19, ప్రభాతవార్త :** స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి సోమవారం మొత్తం 109 ఫర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని కరెంట్ ఆఫీస్‌లో సబ్ స్టేషన్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ఒక వ్యక్తి డబ్బులు తీసుకోని మోసం చేశాడని నందవరం మండలం హాలహర్వి గ్రామానికి చెందిన హనుమంతు ఫిర్యాదు చేశారు. నా మొబైల్ క్యాంటీన్ వాహనం ను ఒక వ్యక్తి బాడుగకు తీసుకుని అక్టోబర్ నెలలో నా క్యాంటీన్ వాహనంతో వెళ్ళి పోయాడని ఇంతవరకు తిరిగి రాలేదని కర్నూలు వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన షాహుబుద్దీన్ ఫిర్యాదు చేశారు. చిన్న కుమారుడు అన్నం పెట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూలు బుధవార పేటకు చెందిన ప్రభుదాస్ ఫిర్యాదు చేశారు. గోదాములు ఉన్నాయని పోగాకు వ్యాపారం చేస్తున్నాని చెప్పి నమ్మించి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకోని మోసం చేశాడని కర్నూలు సి క్యాంపు వెంకటరమణ కాలనీలకు చెందిన బాధితులు అనసూయ లలిత పలువురు ఫిర్యాదు చేశారు. రాజస్థాన్ కు చెందిన వ్యక్తి సింటెక్స్ వాటర్ క్యాన్స్ తయారి కి మెటిరియల్ పౌడర్ పంపిస్తామని చెప్పి డబ్బులు తీసుకోని మోసం చేశాడని కర్నూలు కల్లూరు కు చెందిన చరణ్ ఫిర్యాదు చేశారు. సోమయాజులు పల్లె లో ఉన్న నా పొలాన్ని ఒక వ్యక్తి దౌర్జన్యంగా వేసుకుంటున్నాడని బేతంచేర్ల మండలం శంకరాపురం గ్రామానికి చెందిన చిన్న తిరుపాలు ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ యుంగంధర్ బాబు, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు సిఐలు తదితరులు పాల్గొన్నారు.

